

## చెట్టును ఢీకొట్టిన కారు.. తప్పిన పెను ప్రమాదం

పినపాక:(వుదయం ప్రతినిధి జూన్:4)

పినపాక మండలం ఏడూళ్లబయ్యారం--రంగాపురం ప్రధాన రహదారిపై గోపాలరావుపేట సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరు కరకగూడెం మండలానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మన్ దంపతులుగా తెలిసింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో చెట్టు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో కారు దానిని ఢీకొట్టకుండా ఉండటంతో పెను ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని బయటకు తీసి చికిత్స కోసం పంపించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయొద్దు

### గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్గొండ (వుదయం ప్రతినిధి జూన్:4)నల్గొండ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిర్వహించిన చిట్‌చాట్ కార్యక్రమంలో పలు సమకాలీన అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుగుతున్న సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభ నిర్వహించడం సరైన సమయం కాదన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడే భాష, తీరు కూడా సరిగా లేదని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు అమరావతిని అద్భుతమైన రాజధానిగా చెబుతున్న నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు అమరావతిలోనే నివాసం ఉండాలని అన్నారు. తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌కు సముద్ర తీరం, పోర్టులు వంటి అనేక వనరులు ఉన్నాయని, అక్కడి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ వైపు చూడకుండా తమ రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పరస్పర దూషణలు మంచివి కావని, తెలంగాణలో విద్వేషాలు సృష్టించే ప్రయత్నాలు ఎవరూ చేయొద్దని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్ల విషయమై మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటికే 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించకపోవడం వల్ల కొనుగోళ్ల ప్రక్రియలో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి విధానంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం వరి, పత్తి పంటలకే పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై కూడా రైతులు ఆసక్తి చూపాల్సిన అవసరం ఉందన్నారు.

# మహిళలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక

### అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామం, జూన్ 4: అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారె ఆదినారాయణ మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా సమావేశంలో ఆయన పాల్గొని మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, మహిళా విభాగం మహిళా నాయకురాలు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో ప్రజలతో మరింత అనుబంధం పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, మహిళలు రాజకీయాల్లో, సామాజిక రంగంలో, ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలే ప్రధాన బలమని, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మహిళా కార్యకర్తల కృషి ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గత కొంతకాలంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల, చెరువుల అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్యా మరియు వైద్య రంగాల్లో చేపడుతున్న చర్యలు, మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా పెట్టుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు వంటి అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్న సందర్భాల్లో వాస్తవాలను ప్రజలకు వివరించాలని మహిళా నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్న సందర్భాల్లో వాస్తవాలను ప్రజలకు వివరించాలని మహిళా నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మహిళలు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పార్టీ నాయకత్వం మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా మహిళా నాయకులు వ్యవహరించాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజాస్వామ్య విలువలను యువతకు తెలియజేయడంలో మహిళా నాయకులు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చూడాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం మహిళా అధ్యక్షులు తో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా చర్చించి మండలాల వారీగా పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంది

### : మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ (వుదయం ప్రతినిధి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10, 11, 31, 32, 33, 34, 41వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పావలా వడ్డీ రుణాలు అందజేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఇతర నగరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు, 31వ డివిజన్ కార్పొరేటర్ కౌసర్, 33వ డివిజన్ కార్పొరేటర్ రేగట్టే అండాలు లింగస్వామి, 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### ఎస్ఐఆర్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మంవుదయంబ్యూరో, జూన్ 04

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు, తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు.

శిక్షణ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూలిజిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు. మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ (జూ×జ) నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..


## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం : కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ (వుదయం ప్రతినిధి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల సందర్భంగా గురువారం చందూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12 వరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చెత్త బుట్టలను ఏర్పాటు చేశామని, స్వచ్ఛతలో ఆదర్శంగా నిలిచి స్వచ్ఛ పురస్కారాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. గ్రామంలోని బోర్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతలో అర్హులకు ఇళ్లు మంజూరు చేశామని, రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని చెప్పారు. రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే సర్వే నిర్వహించి స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.1 లక్ష రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ఇంటర్, డిగ్రీ స్థాయిలో కొనసాగించాలని, ప్రభుత్వ కళాశాలలు, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, నైపుణ్యాభివృద్ధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధి చేపట్టే మహిళా సంఘాలకు రుణాలు అందజేస్తామని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితుల్లో రైతులు కందులు, పెసర్లు, మినుములు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు. గ్రామాల్లో నాటిన చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చితే రూ.5 వేల జరిమానా, ఇతరుల పంటలకు నష్టం కలిగించేలా కాల్చితే రూ.25 వేల జరిమానాతో పాటు అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ గ్రామపంచాయతీకి 500 ప్లేట్లు, 500 గ్లాసులను విరాళంగా అందజేశారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని ఇంకుడు గుంతలు, నర్సరీలను పరిశీలించి తన తల్లి పేరుతో రావి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీపీవో శంకర్ నాయక్, తహసీల్దార్ రవికాంత్ శర్మ, ఎంపీడీవో బండారు యాదగిరి, ఇన్‌చార్జి ఎంపీవో, కార్యదర్శి కోటి, వ్యవసాయ శాఖ ఏడి వేణుగోపాల్, సర్పంచ్ బోయపల్లి సునీత, శ్రీను, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించండి

### మండల విద్యాశాఖ అధికారి జగపతి



దమ్మపేట జూన్ 4 (వుదయం ప్రతినిధి ):దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి గ్రామ ప్రజలందరూ కూడా సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి జగపతి కోరడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తర్ఫీదు కలిగిన ఉపాధ్యాయులందరూ పనిచేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు మధ్యాహ్న భోజన కల్పన వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థులు అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలియ జేయడం జరిగింది. ప్రొ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల యొక్క వివరాలను సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జగపతి, మొద్దులగూడెం ఎస్టీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,సర్పంచ్,బేతం రుక్మిణీ వార్డ్ మెంబర్:కూరం సరస్వతి వైద్య శాఖ సిబ్బంది సుజాత వీఆర్ వో: రామక్రిష్ణ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు యూత్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛత మనందరి బాధ్యత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇద్దాం

### దమ్మపేట శ్రమదానంలో పాల్గొన్న అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవికుమార్





దమ్మపేట జూన్ 04 (వుదయం ప్రతినిధి ): ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 పురస్కరించుకొని ముందస్తుగా గురువారం దమ్మపేట మండల కేంద్రంలో అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవికుమార్, ఎం.పి.డి.వో రవీందర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు అందరూ కలిసి శ్రమదానం చేసి తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా బంద్ చేసే చర్యలు చేపట్టాలని పాలకవర్గం సభ్యులకు తెలియజేశారు. తను 2020వ సంవత్సరం దమ్మపేటలో ఎం.పి.డి.ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేశాం అని గుర్తు చేశారు. నీటి సంరక్షణ కొరకు ఇంకుడు గుంతల నిర్మాణం పై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నర్సరీ మొక్కల పెంపకం అడిగి జూలై నెలలో మొక్కల పంపిణీ తో పాటు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, గ్రామస్తులు చిన్నశెట్టి చిట్టిబాబు, శంకరవర అయ్యప్ప, పగడాల గోపి, పంచాయతీ సిబ్బంది, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తో వ్యక్తి మృతి



దమ్మపేట జూన్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం బంజర గ్రామానికి చెందిన సున్నం భద్రయ్య వయసు 52 సంవత్సరాలు వడదెబ్బతో మృతి చెందారు.

రెండు రోజుల నుండి నీరసం, తీవ్ర విరేచనాలతో బాధపడుతూ గురువారం ఉదయం తెల్లవారు జామున అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యులలో, గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు..

# బంగారుగడ్డ' బాటలో ప్రగతి ప్రణాళిక!

**కూలీల సంఖ్య పెరిగితేనే నిధుల వరద**
**ఉపసర్పంచ్ దాతృత్వాన్ని అభినందించిన కలెక్టర్**
**ఘనంగా 'అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమం**




చండూరు, జూన్ 04 (వుదయం):గ్రామాల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కు గ్రామీణ ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తోంది. నల్గొండ జిల్లా చండూరు మండల పరిధిలోని బంగారుగడ్డ గ్రామంలో స్థానిక సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిసింది. ఈ సభకు నల్గొండ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి, చండూరు ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ, జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్, ఏఓ, ఏపీఓలతో పాటు విభిన్న శాఖల మండల స్థాయి అధికారులు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో తరలివచ్చి గ్రామసభను సక్సెస్ చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ పథకాలు, గ్రామంలో జరుగుతున్న ప్రగతి వివరాలను ప్రజలకు వివరించారు.గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు లేబర్ (కూలీల) హాజరు శాతాన్ని గణనీయంగా పెంచాలని సూచించారు. ఎక్కువ మంది కూలీలు పనులకు వచ్చినప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి 'మెటీరియల్ పేమెంట్' రూపంలో పెద్ద ఎత్తున నిధులు వస్తాయని, ఆ నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేసుకోవచ్చని వివరించారు.ఇదే క్రమంలో గ్రామంలో ప్లాస్టిక్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో ఉపసర్పంచ్ తీసుకున్న నిర్ణయం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ నిషేధానికి తన వంతు సహాయంగా రూ. వేల విలువైన లి500 స్టీల్ ప్లేట్లు, 500 స్టీల్ గ్లాసులనులి స్వంత ఖర్చులతో కొనుగోలు చేసి ఆయన గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఉపసర్పంచ్ దాతృత్వాన్ని కలెక్టర్ నిండు సభలో ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ ప్రజలందరూ ఇకపై శుభకార్యాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా పక్కనబెట్టి, ఈ స్టీల్ గ్లాసులు, ప్లేట్లనే ఉపయోగించి బంగారుగడ్డను జిల్లాలోనే ఆదర్శ ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.పరిశుభ్రతపై కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్ల వద్దే చెత్తను లితడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్తగాలి వేరు చేసి పంచాయతీ వాహనాలకు అందించాలన్నారు. ఇలా చెత్తను వర్గీకరించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. అనంతరం స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా బంగారుగడ్డ గ్రామ నర్సరీలో కలెక్టర్ మరియు ఇతర ప్రముఖులు లి"అమ్మ పేరుతో ఒక మొక్క" (మా కే నామ్ పర్ ఏక్ పేడ్)లి అనే అద్భుతమైన నినాదంతో మొక్కలు నాటారు. మనకు జన్మనిచ్చిన అమ్మను ఎలా గౌరవిస్తామో, మనకు ప్రాణాధారమైన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా మొక్కలు నాటాలని కలెక్టర్ హితవు పలికారు. నాటిన ప్రతి మొక్కను వృక్షాలుగా మారే వరకు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమష్టి భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ గ్రామసభ పర్యావరణ చైతన్యానికి, గ్రామ వికాసానికి దిక్సూచిగా నిలిచింది.

# భట్టి విక్రమార్కతోనే మధిర అభివృద్ధి.



మధిర, జూన్ 4, వుదయం ప్రతినిధి: మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిరకు ఐటీ హబ్ మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మధిర అభివృద్ధే లక్ష్యంగా భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ మధిరను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే సంకల్పంతో రూ.128 కోట్ల వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనులు చేపట్టారని తెలిపారు.జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం తరహాలో మధిర పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో మహాప్రస్థానం ఏర్పాటు చేయడం, వైరా నది వెంట రిటైనింగ్ వాల్ నిర్మాణం,పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.మధిర పట్టణంలో నూతన బస్టాండ్ నిర్మాణం,జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణం,ఐటీఐ కళాశాలకు ఆధునిక నూతన భవనం నిర్మాణం,మధిర ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు వంటి పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. విద్య,ఉపాధి,రవాణా మరియు ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని అన్నారు.మధిరకు ఐటీ హబ్ మంజూరు చేయించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణ అభివృద్ధికి కొత్త దిశ లభించనుందని అన్నారు.మధిర ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి పట్టణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ బెజ్జం రాజు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,డివిజన్ కమిటీ అధ్యక్షులు సువర్ణ కంటి రామకృష్ణ,మోదుగు బాబు, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్, పులికొండ దైవజ్ఞ చారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా చలమల్ల నర్సింహ నియామకం

సూర్యాపేట జూన్: 04(వుదయం ప్రతినిధి)మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన రాజకీయ జేఏసీ కు సూర్యాపేట కో-కన్వీనర్‌గా 5 సంవత్సరాలు పనిచేశారు. సొంత పనులు, కుటుంబాన్ని పక్కన పెట్టి రాత్రింబవళ్లు ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నారు. పోలీసుల లాఠీదెబ్బలు తిన్నారు, కేసులు ఎదుర్కొన్నారు, అరెస్టయ్యారు. అనేక నిద్రలేని రాత్రులు పోలీస్ స్టేషన్‌లో గడిపారు. అనారోగ్యానికి గురై, జైలుకు కూడా వెళ్లారు. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా నష్టపోయి, ఇల్లు ఒళ్లు గుల్ల చేసుకుని కూడా ప్రత్యేక తెలంగాణ సాధననే అంతిమ లక్ష్యంగా ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు.అటువంటి చలమల్ల నర్సింహను తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టి యు వి) రాష్ట్ర కమిటీ చైర్మన్ నరాల సత్యనారాయణ గ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలను, ఉద్యమకారులను ఐక్యం చేసి, ఉద్యమకారుల స్వయం ఉపాధికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం పిల్లలకు ఉచిత విద్య కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వడం నెలకు రూ. 10,000 పెన్షన్ ఉద్యమకారులు లేదా వారి కుటుంబ సభ్యుల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉద్యమకారులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ దృష్టికి తీసుకెళ్తాను.ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరే వరకు పోరాటం చేస్తానని హామీ ఇస్తున్నాను.

# నూతన డీఈఓ సుశీందర్ రావుకు 'ట్రస్మా' ఘన సన్మానం

**విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి**
**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను సమానంగా చూడాలి**
**మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు**



చండూరు,జూన్ 04 (వుదయం): నల్గొండ జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా (డీఈఓ) బాధ్యతలు స్వీకరించిన సుశీందర్ రావుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) నాయకులు ఘన స్వాగతం పలికారు.గురువారం జిల్లా డీఈఓ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలమొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, జిల్లా విద్యాభివృద్ధికి డీఈఓ సుశీందర్ రావు నాయకత్వంలో మరిన్ని మంచి ప్రణాళికలు రూపుదిద్దుకోవాలని, నల్గొండ జిల్లా విద్యా రంగంలో మరింత ముందుకు దూసుకుపోవాలని ఆకాంక్షించారు. విద్యావ్యవస్థలో కీలక భాగమైన ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారంలో కూడా డీఈఓ సానుకూలంగా స్పందించి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను రెండింటిని సమానంగా చూడాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడే ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు కందాల పాపిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వీ. రావు, జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు. అలాగే ట్రస్మా నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ అజీజ్, శంభు లింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, కన్నయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, గొట్టిపర్తి చంద్రశేఖర్, మట్ట అంజన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య గౌడ్ తో పాటు పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన డీఈఓకు శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్తిగా ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో.. జిల్లా విద్యాభివృద్ధికి పరస్పర సహకారంతో, సమన్వయంతో ముందుకు సాగాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**డాన్ బోస్కో కళాశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు**
**ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.. విజేతలకు బహుమతుల ప్రదానం**



డిప్యూటీ రేంజ్ అధికారులు (ణ=ాం) సుమన్, సుచరిత, బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

చండూరు, జూన్ 04 (వుదయం):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ పరిధిలోని డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పర్యావరణంపై మునుగోడు అటవీ శాఖ (ఫారెస్ట్ డిపార్ట్మెంట్) ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, భూమిపై అడవుల ప్రాముఖ్యత, అంతరించిపోతున్న వన్యప్రాణుల రక్షణపై విద్యార్థుల్లో అవగాహన, చైతన్యం పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పర్యావరణంపై తమకున్న పరిజ్ఞానాన్ని, ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా చూడాల్సిన, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై, ముఖ్యంగా విద్యార్థులపై ఉందని వివరించారు. అనంతరం క్విజ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు అధికారులు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, అటవీ శాఖ

# ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళికలతో అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయి:మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత





మధిర, జూన్ 4, వుదయం ప్రతినిధి: ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళికలతో మధిర పట్టణంలో అనేక సమస్యలు పరిశీలించబడ్డాయి అని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నాలుగవవార్డు ఇల్లెందులపాడులో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమంమున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనటిక్ ఇజ్రాయెల్ పాల్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, మున్సిపాలిటీలలోపారిశుధ్యం,వర్షాకాలంలో ముంపు సమస్యలు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామనిఅన్నారు.మున్సిపాలిటీలో ఇప్పటికే అనేక సమస్యలు గుర్తించి పరిష్కరించామని తెలిపారు.వచ్చే వర్షాకాల సీజన్ ని దృష్టిలో ఉంచుకొని వర్షపు నీరు సాఫీగా పోయేలా మురుగునీటి కాలువలు, నాలాల్లో పేరుకు పోయినవ్యూడిక,చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామని తెలిపారు.మున్సిపాలిటీలో పొంగిపొర్లే మురుగు కాలువలను గుర్తించి,పగిలిన మ్యాన్‌హోల్స్‌కు పటిష్టమైన మూతలు మార్పు వంటి కార్యక్రమాలు చేపట్టామనితెలిపారు.అలాగే తడి,పొడి చెత్త వేరుచేసే ప్రక్రియపై పట్టణ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,వార్డు పెద్దలు సూర్యదేవరకోటేశ్వరరావు,సామినేని రామనాథం,వాసిరెడ్డి నాగేశ్వరరావు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు



బూర్గంపహాడ్: (వుదయం ప్రతినిధి జూన్:4) భద్రాద్రి కొత్తగూడెం జూన్ బూర్గంపాడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు పోలవరం ప్రాజెక్టు అథారిటి అధికారులను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా పోలవరం ఎత్తు పెంపుతో బూర్గంపాడు గ్రామానికి పొంచి ఉన్న ముప్పుపై పోలవరం అధికారులకు తెలియజేశారు. దీంతో స్పందించిన అధికారులు పోల వరం బ్యాక్ వాటర్ వలన తెలంగాణ ప్రాంతం లో ముంపుకు గురికానున్న గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా ముంపుకు గురికానున్న గ్రామాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించటంతో పాటు ముంపుకు గురయ్యే ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలో పొందుపరచనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు భజన పెదనాగం, తోకల శ్రీనివాస్, అఖిల పక్షం నాయకులు,గ్రామపెద్దలు లక్కోజి విష్ణు వర్ధన్, కెవి రమణ, కైపు శ్రీనివాస్ రెడ్డి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, వి వి బి చారి, ఆశిక్ ( లైక్ సార్), దస్సీరాం పున్నంచంద్, హరినాథ్, గూడూరు వెంకన్న, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే టిఎంయు లక్ష్యం

**-- రాష్ట్ర కార్యదర్శి థామస్ రెడ్డి**
**టిఎంయు సూర్యాపేట డిపో కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**



సూర్యాపేట జూన్: 04(వుదయం ప్రతినిధి)సూర్యాపేట ఆర్టీసీ డిపో టిఎంయు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం స్థానిక సూర్యాపేట పబ్లిక్ స్కూల్‌లో టీఎంయూ ఆర్టిసి కార్మికుల సమావేశం పిండిగా వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మజ్దూర్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బి. పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి జి. అంజయ్య, జిల్లా కార్యదర్శి ఎస్. సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం సూర్యాపే డిపో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:డిపో చైర్మన్: దంతాల కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్: గరిణే ఏకాంబరం అధ్యక్షులు: చింతల రాంబాబు డిపో కార్యదర్శి: మాచర్ల లచ్చయ్య సహాయ కార్యదర్శులు: డి. నాగాచారి కోశాధికారి: కక్కిరేణి రాంబాబు గ్యారేజీ సెక్రటరీ: మల్లయ్య మహిళా సంయుక్త కార్యదర్శి: జి. సైదమ్మ ముఖ్య సలహాదారులు: ఏం. వెంకన్న, కె. సుధాకర్, కే ఆర్. చారి నూతనంగా ఎన్నికైన కమిటీ మాట్లాడుతూ, కార్మికులకు వచ్చే ఏ సమస్యనైనా ముందుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రైతులకు జీలుగులు పంపిణీ చేస్తున్న కటికల సీతారామిరెడ్డి.




మధిర, జూన్4 వుదయం, ప్రతినిధి:ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దినేనిగూడెం పిఏసిఎస్ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి వెల్లడించారు.మంగళవారం సిద్దినేని గూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం నందు రైతులకు అవసరమైన పచ్చి రొట్ట(జీలుగులు ) విత్తనాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో పచ్చిరొట్ట విత్తనాలు వెదజల్లుకుని భూసారని పెంచుకోవాలని,తద్వారా పంట దిగుబడును పెంచుకోవాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సిద్దినేని గూడెం పిఏసిఎస్ డైరెక్టర్లు ,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా కొర్రాజుల జాతర మహోత్సవం

చర్ల జూన్ 04.06.2026(వుదయం ప్రతినిధి)
నాయక పోడు తెగ గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ కొర్రాజుల స్వామికి జాతర చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామంలో నాయకపోడు కులస్తులు అత్యంత వైభవంగా జరుపుతున్నారు. కోరిన వారికి కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన కొర్రాజుల స్వామికి రెండేళ్లకోసారి జాతర జరపడం ఆనవాయితీ. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతూ జాతర నిర్వహిస్తారు. నాయకపోడు కులస్తులు నిర్వహించే ఈ జాతరలో కులమత తారతమ్య భేదాలు లేకుండా గ్రామంలోని అన్ని కులాల వారు పాల్గొని భక్తిశ్రద్ధలతో కొర్రాజుల స్వామిని పూజిస్తారు. అడవిలో ఉన్న పెద్ద వృక్షాలను కూకటివేళ్లతో సహా పెకిలించి ఊరేగింపుగా కొర్రాజుల స్వామి ఆలయానికి తీసుకు రావడం ఈ జాతరలో ప్రత్యేకం.సరువులు అని పిలిచే ఈ వృక్షాలను గ్రామస్తులందరూ భుజాల మీద మోసుకుంటూ ఆలయం వద్దకు తీసుకు వచ్చారు. మూడు వృక్షాలను పోతురాజు సరువు, రాజుల సరువు, యాదవుల సరువు అని పిలుస్తారు...... పోతురాజుకు ప్రతీకగా పోతురాజు సరువు, కొర్రాజుల స్వామికి మరో రూపంగా రాజుల సరువు, నాయకపోడు కులస్తులకు, యాదవులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తుచేసేలా యాదవుల సరువు అంటారని నాయకపోడు కుల పెద్దలు తెలిపారు.సరువులను ఊరేగించి గుడి వద్దకు తీసుకు వచ్చి ముందు ఉన్న పందిరిపై ఉంచి ఆ తర్వాత సరువులను చిన్న చిన్న ముక్కలుగా చేసి హోమగుండం ఏర్పాటు చేశారు. గోదావరి స్నానం అనంతరం కొర్రాజుల స్వామిని నిప్పుల గుండం దాటించిన తర్వాత భక్తులు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో తమ కోరికలను సిద్ధింప చేయాలని కోరుతూ నిప్పుల గుండాన్ని దాటారు.గురువారం మధ్యాహ్నం కొర్రాజుల స్వామి ముందు కొల బియ్యాన్ని పెట్టారు అదే రోజు రాత్రి సరువులు ఆలయానికి వచ్చిన తర్వాత ముందు పెట్టిన బియ్యం కంటే పెరగడం విశేషం. ఇదంతా స్వామివారి మహిమగానే భక్తులు భావిస్తారు. గత జాతరలో నిప్పులగుండం తొక్కి తాము కోరిన కోర్కెలు తీరిన వారు గొడుగు రూపం తయారు చేయించి కొర్రాజుల స్వామికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మూడు భారీ సరువులు(వృక్షాలు) ఊరేగింపు గా తీసుకుని వచ్చే సమయంలో భక్తులు తండోపతండాలుగా పాల్గొన్నారు ఈ భారీ సరువులు మోసే సమయంలో యువకులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం ఊరేగింపు సమయంలో ప్రతీ ఇంటి వద్ద మహిళలు సరువులు మోస్తున్న వారిపై నీళ్లను పొయ్యడంతో యువకులు ఉత్సాహంగా మోస్తున్న బరువును మరచి ఉ రకడం తో కొర్రాజుల జాతర మహత్యమే దీనికి నిదర్శనం అంటున్న భక్తులు. ఈ కార్యక్రమంలో పది గ్రామాల ప్రజలు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీభత్సం..దెబ్బతిన్న 29 ఇళ్లు





పినపాక: (వుదయం ప్రతినిధి జూన్:4) పినపాక మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 17 ఇళ్లు, ఎలిసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 12 ఇళ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల భారీ చెట్లు విద్యుత్ స్తంభాలపై కూలిపోవడంతో స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.విపత్తు సమాచారం అందుకున్న వెంటనే ఈ బయ్యారం సర్పంచ్ చంద్రావు, ఎలిసిరెడ్డిపల్లి లో స్థానిక నాయకులు సత్తిబాబు ఆధ్వర్యంలో సహాయక చర్యలు ప్రారంభించారు. గాలివాన కారణంగా నష్టపోయిన ఇళ్లను స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ పరిశీలించి వివరాలు సేకరించారు.ఇక ఈ బయ్యారం ప్రధాన రహదారిపై పంచాయతీ కార్యాలయం సమీపంలో సుమారు అర కిలోమీటర్ మేర భారీ చెట్లు రోడ్డుపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాంగ్రెస్ నాయకుడు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రహదారిని పునరుద్ధరించారు.
దీంతో వాహనాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. అధికారులు నష్టంపై అంచనా వేస్తూ బాధితులకు సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఎలిసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో బాధిత కుటుంబాలకు స్థానిక నాయకులు సత్తిబాబు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యుత్ శాఖ అధికారులు నూతన స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్ధించేందుకు కృషి చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలి



సీతారాంపురం:(వుదయం ప్రతినిధి జూన్:4)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవన పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ఏఈతో మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం లేదా అలసత్వం వల్ల పనులు జాప్యం చెందితే వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌ను మార్చాలని సూచించారు. గ్రామ ప్రజలకు అవసరమైన సేవలు అందించే గ్రామపంచాయతీ భవనాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లిలి రోజులు ప్రణాళికలో వార్డు సభ.



ఒకటవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డ్ కౌన్సిలర్ శిరీష అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా మధిర మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక శాఖ,విద్యుత్ శాఖమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత చొరవతో వార్డులో 50 లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్లు పోయించడం జరుగుతుందని అన్నారు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు,మహిళా డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగింది.ఇవే కాక తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం,ఉచిత కరెంటు, ఇస్తుందని మధిర మున్సిపాలిటీ పరిధిలో అర్హులకు త్వరలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది అని తెలియ జేశారు.భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర అభివృద్దే ధ్యేయంగా అందరం కలిసి కట్టుగా పని చేసి మధిర మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యా నించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్,స్పెషల్ ఆఫీసర్ జ్యోతి,ఆఫీసర్ డేవిడ్,ఆర్ పి, ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్, మహిళలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు - సూర్యాపేట ప్రజలకు సువర్ణావకాశం

**30 వేల ఆపరేషన్ కేవలం రూ.5 వేలకే - వాసన్ కంటి శిబిరం సక్సెస్**



సూర్యాపేట జూన్:04(వుదయం ప్రతినిధి)సూర్యాపేట పట్టణం 31వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని, వాటిని భద్రపరుచుకుంటే 2 నుంచి 4 సంవత్సరాల వరకు ఎప్పుడైనా ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవచ్చని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, శుక్లం (క్యాటరాక్ట్) వంటి కంటి వ్యాధులకు సాధారణంగా రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చయ్యే లెన్స్ ఆపరేషన్లను కేవలం రూ.5 వేలకే అందిస్తున్నామని వెల్లడించారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందం కోరింది. కార్యక్రమంలో జనార్ధన చారి, నిస్సి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సంఘాలు అభివృద్ధి చెందుతాయి.

**స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వైద్య పరీక్షలు.**
**డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్.**





ఖానాపురం, జూన్ 4 (వుదయం ప్రతినిధి):స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు ఆరోగ్యంగా హెల్దిగా ఉంటేనే సంఘాలు అభివృద్ధి చెందుతాయని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ తెలిపారు. ఆరోగ్య పరీక్షలు అనే కార్యక్రమంలొ భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు డిప్యూటీ డిఎంహెచ్ఓ తెలుపుతూ,
సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ కు ఆరోగ్య పరీక్షలు అనే ప్రోగ్రాం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షల కార్యక్రమం నిర్వహించినట్లు డిప్యూటీ డిఎంహెచ్ఓ తెలుపుతూ, స్వయం సహాయక గ్రూపు మహిళ సభ్యులందరూ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాల ని,ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, బిపి షుగర్ పరీక్షలతో పాటు కంప్లీట్ బ్లడ్ పిక్చర్ టెస్ట్ రీనల్ ఫంక్షన్ టెస్ట్ లివర్ ఫంక్షన్ టెస్ట్ థైరాయిడ్ తో పాటు తదితర టెస్టులను చేయించుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ జ్యోతి, ఏపీయం.రమాదేవి,
ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి,సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత వైద్య సిబ్బంది పరోషిని, రాంప్రసాద్ రెడ్డి, భాస్కర్, మోక్ష మేరీ, జ్యోతి, ఆశా సబిత మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణపై చండూరులో వార్డు సభలు

**:ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన**

చండూరు, జూన్ 4 (వుదయం): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవం కార్యక్రమంలో తొలి వార్డు సభ గురువారం చండూరులో జరిగింది. స్థానిక పీఆర్ గెస్ట్ హౌస్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, నీటి సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం, రోడ్ల వెంట నీరు నిల్వ ఉ ండకుండా చర్యలు చేపట్టడం, మురికి కాలువల పూడిక తొలగింపు, కంపచెట్ల నిర్మూలన వంటి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలున్నాయని పర్యావరణ శాస్త్రవేత్తలు సూచిస్తున్నందున ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు.10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ మాట్లాడుతూ వార్డులో ఇటీవల చేపట్టిన కంపచెట్ల తొలగింపు, వీధి దీపాల ఏర్పాటు పనులను వివరించారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.సభలో మున్సిపల్ మేనేజర్ జి. రాములు, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, షేక్ ఖలీల్, ఎం.డి. సలీమ్ షరీఫ్, వార్డు అధికారులు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చండూరులో 'జెండర్ రిసోర్స్ సెంటర్' ప్రారంభం!

**మహిళల రక్షణ, సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**





చండూరు, జూన్ 04 (వుదయం):మహిళా అభ్యున్నతి, సాధికారత దిశగా నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో మరో ముందడుగు పడింది. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం నాడు గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో, కమ్యూనిటీ నిర్వహణలో నడిచే ఉచిత కుటుంబ సలహా కేంద్రం "జెండర్ రిసోర్స్ సెంటర్" కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) నెల్లికంటి సత్యం విచ్చేశారు.రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి, కుటుంబ సమస్యలను పరిష్కరించి వారికి అండగా నిలవడానికి ఈ జెండర్ రిసోర్స్ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుందని, వారి రక్షణకు, సాధికారతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా సమాఖ్యల ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని, ఈ క్రమంలోనే మహిళలకు ఎదురయ్యే సామాజిక, కుటుంబ సమస్యల పరిష్కారానికి ఈ ఉచిత సలహా కేంద్రం ఒక వేదికగా మారుతుందని తెలిపారు.ఈ కేంద్రం ఏర్పాటు పట్ల స్థానిక మహిళలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.ఈ విశేష కార్యక్రమానికి చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మండల సంఘమిత్ర అధ్యక్షురాలు కురుపాటి రఘునమ్మ, ప్రాజెక్టు మేనేజర్ యాదయ్య, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, డీపీఎంలు రామలింగయ్య, సోమయ్య తదితరులు హాజరై, కేంద్రం యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, చండూరు మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులు, చండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చండూర్ మండల సిపిఐ నాయకులు, మండల స్థాయి వివిధ రాజకీయ, సామాజిక నాయకులు, వివిధ గ్రామాల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వివోఏల) అధ్యక్షురాళ్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# డీఏపీ ఎరువుల పేరిట రైతుల దోపిడీని అరికట్టాలి :పిన్నెటి నరేందర్‌రెడ్డి డిమాండ్



చండూరు, జూన్ 04 (వుదయం): కేంద్ర ప్రభుత్వం డీఏపీ ఎరువుల ధరలను పెంచకపోయినా, కొందరు ఎరువుల వ్యాపారులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ ఒక్కో బస్తాపై రూ.250 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని బిజేవైఎం (దీజీవీ) జిల్లా నాయకుడు పిన్నెటి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. వ్యవసాయ సీజన్‌లో రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లు తీవ్రంగా ఖండనీయమన్నారు.డీఏపీ ధరలు పెరిగాయని అసత్య ప్రచారం చేస్తూ రైతులను మోసం చేస్తున్న ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకుంటున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వ్యవసాయానికి వెన్నెముకైన రైతులు ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఎరువుల పేరిట అదనపు భారం మోపడం సమంజసం కాదన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.రైతుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైతే రైతు సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, అన్నదాతల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పంట మార్పిడితోనే అధిక దిగుబడులు.

**రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి.**
**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 4. పంట మార్పిడి విధానాలను అనుసరించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూజిల్లావ్యాప్తంగా గురువారం 11 మండలాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని గ్రామ సభల్లో మన గ్రామం మన బాధ్యత చెత్తను వేరు చెయ్యండి ప్రకృతిని కాపాడండి అనే కాన్సెప్ట్ తో మనం ముందుకు వెళ్ళాలని ప్రతి గ్రామం అభివృద్ధి చెందినట్లు అయితే మండలాలు జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గత ఏడాది జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం అధిక దిగుబడి సాధించడం సంతోషకరమన్నారు. ఈసారి రుతుపవనాల రాక ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు పంట మార్పిడికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల మొక్కజొన్న, పత్తి వంటి పంటలను సాగు చేయాలని కోరారు. అధిక రసాయన ఎరువుల వినియోగం ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమని పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యవసాయ అధికారుల సూచనలతో పాటు సంప్రదాయ సాగు పద్ధతులను కూడా అనుసరించాలని రైతులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా గ్రామాలను పరిశు భ్రంగా ఉంచుకోవచ్చన్నారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆడపిల్లల విద్య, ఆరోగ్యంపై దృష్టి మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశు భ్రత సమాజ అభివృద్ధికి కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణహిత శానిటరీ ప్యాడ్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఆడపిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి ఫలితాల్లో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య పెరగడం ఆనందదాయకమని ఆమె తెలిపారు. ఈ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ బొమ్మ పావని జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్, బీఎండబ్ల్యూ రమేష్, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి చాలా అవసరం

## ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 04(వుదయం జిల్లా ప్రతినిధి) : పంట మార్పిడి చాలా అవసరమని సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఘనపురం మండలం మైలారంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంతో 60 ఎకరాలలో పంటలు కాలిపోయాయని, నలుగురు మనుషులు కూడా మరణించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను గ్రామ సభలో తెలియజేస్తే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. చెరువు మట్టిని రైతులు పంట పొలాలకు తీసుకునేలా అవకాశం కల్పించాలని తెలిపారు. పంటలు వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో రసాయనాలు చనిపోతున్నాయని, రసాయనం తగ్గిపోవడం వల్ల భూమికి నష్టం జరిగి దిగుబడి తక్కువ వస్తుందని రైతులు వ్యర్ధాలు కాల్చోద్దని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభం విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి ఒక మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పాఠశాలలోనే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రుల ఆశ ఉంటుందని ఉద్దేశంతో ప్రభుత్వం గురుకులాలను పటిష్టం చేసి నాణ్యమైన ఆహారం విద్య అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న భూములకు పట్టాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వాళ్ళందరికీ పట్టాలింపించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు ఆదాయం పెంచుకుని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి ద్వారా అర్హులకు పట్టాలు జారీచేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 8 వేల ఎకరాలలో సర్వే జరుగుతుందని, సర్వే తదుపరి పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 200 కోట్లతో 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పరిశ్రమలు, గోదాములు నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. 50 కోట్లతో 20 వేల సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 500 కోట్లతో బైపాస్ రోడ్డు, చెల్పూర్ నుండి గూడేప్పాడు వరకు 4 వరుసల రహదారి అభివృద్ధి చేయనట్లు తెలిపారు. గణపురం రిజర్వాయర్ పంట కాలువలు మరమ్మత్తులకు 32 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలు జిల్లాలో విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయని అందులో భాగంగా 4,6,8, 10 తేదీలలో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ లలో వార్డు, గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీ లో జరిగే వార్డు, గ్రామసభలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకెళ్లేందుకు గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు శాఖల వారీగా కార్యక్రమం రూపొందించి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్ లినో వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ఎలాంటి పంటలు సాగు చేయాలో వ్యవసాయ అధికారులు గ్రామ సభలలో రైతులకు వివరించాలని సూచించారు. వర్షాకాలంలో మురుగనీటి నిలువలు లేకుండా మురుగు కాలువలు పరిశుభ్రం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాలు నిర్వహణ పకడ్బందీగా చేయాలన్నారు. వ్యర్థాలను వేరుచేసి నిర్వహణ చేపట్టాలన్నారు. అటవీ శాఖ ద్వారా వనమహోత్సవం గ్రామపంచాయతీలో మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించాలి అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటర్ తమ యొక్క ఓటు వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు తప్పకుండా పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వస్తారని తమ వివరాలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, సిఐ కరుణాకర్, సర్పంచ్ సమ్మయ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, వైద్య, విద్యుత్ ఇరిగేషన్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎం.ఆర్.సి.కార్యాలయం లో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

### మండల విద్యాశాఖ అధికారి. మానుపాటి పాపమ్మ.

చెన్నారావుపేట జూన్. 4 ( వుదయం న్యూస్. ప్రతినిధి)
ఈరోజు చెన్నరావుపేట మండల విద్యా వనరుల కేంద్రం లో మండల విద్యాశాఖ అధికారి మానుపాటి పాపమ్మ గారి చేతుల మీదుగా మండలం లోని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు ను పంపిణీ చేయడం జరిగింది. ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులను అత్యధిక సంఖ్యలో చేర్పించాలని అలాగే ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పాఠశాల తెరవగానే విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నరసింహ రెడ్డి,సత్యనారాయణ ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్ రెడ్డి,జయప్రకాష్, సురేష్ ,మధు బాబు,రామకృష్ణ,రమేష్ మరియు ఏం.ఆర్.సి.సిబ్బంది స్వప్న,అశోక్,యాదగిరి, సీఆర్పీ లు సంపత్, స్వామి,బాలు,శిల్ప తదితరులు పాల్గొన్నారు

# వేటా కార్యక్రమాలకు మంత్రి సీతక్కకు ఆహ్వానం



తొర్రూరు జూన్ 4 (వుదయం ప్రతినిధి): మహిళల సాధికారత కోసం కొన్ని ఏళ్లుగా కృషి చేస్తున్న వేటా సంస్థ కార్యక్రమాలకు హాజరుకావాలని సంస్థ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాష్ట్ర మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రిక అందించారు. గురువారం హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వేటా ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను మంత్రికి వివరించారు. జూన్ నెలలో ప్రారంభం కానున్న ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ --ఇండియా (వేటా) కార్యక్రమాలు ఇండియాలో సైతం విస్తృతంగా కొనసాగిస్తామని ఝాన్సీ రెడ్డి తెలిపారు. మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఝాన్సీ రెడ్డి తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడేలా పలు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు మరియు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని మంత్రి సీతక్క గారిని ఆహ్వానించారు.. ఈ భేటీలో మహిళా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత తదితర అంశాలపై కూడా చర్చించారు.

# విద్యాసంస్థల వద్ద పొగాకు అమ్మితే జైలుకే

## : వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరిక



వరంగల్ క్రైం, జూన్ 04 (వుదయం ప్రతినిధి) : కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో విస్తృత తనిఖీలు చేపట్టనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులను విక్రయించే వ్యాపారస్తులపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే జైలు శిక్ష కూడా తప్పదని ఆయన హెచ్చరించారు. విద్యాసంస్థల పరిసరాలను 'టొబాకో ఫ్రీ జోన్లు'గా మార్చేందుకు రూపొందించిన ప్రత్యేక గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు.
?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ
?కఠిన చట్టాల అమలు, విద్యాసంస్థల వద్ద పొగాకు విక్రయిస్తే 'సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ - 2003' కింద, అలాగే మైనర్లకు పొగాకు అమ్మితే 'జువైనల్ జస్టిస్ యాక్ట్ 2015 (సెక్షన్ 77)' ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
?రహస్యంగా సమాచారం అందించిన, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.?విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సీసీఆర్బీ ఏసీపీ డేవిడ్ రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఏఎస్ఐ రాజేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా సంగెం వుదయం ప్రతినిధి జూన్ 4. గ్రామీణాభివృద్ధి, కార్మికుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పంట కాలువల తవ్వకం, అభివృద్ధి పనులను కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, కార్మికుల హాజరు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పని ప్రదేశంలో ఉన్న ఉపాధి హామీ కూలీలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. వేసవి, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కార్మికుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స పెట్టెలు, అవసరమైన రక్షణ చర్యలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అంశాలపై గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించిన కలెక్టర్, ప్రతి కుటుంబం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మ పావని, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర.



హసన్ పర్తి జూన్4 (వుదయం ప్రతినిధి): ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించాలని హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర రైతులకు సూచించారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని అనంత సాగర్, సీతంపేట గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే పర్యావరణ, ఆరోగ్య నేల సారం పై ప్రతికూల ప్రభావాల గురించి రైతులకు వివరించారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అధిక దిగుబడులు మంచి మార్కెట్ ధరలు పొందేందుకు వరి సన్న రకాల సాగు చేయాలని తెలిపారు. నానో యూరియా వినియోగం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గడంతో పాటు పంటలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందుతాయని వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించి, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమనవాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హెచ్ఓ సుస్మిత, ఎఇఒ సాయి, పంచాయతీ కారదర్శులు అనూష, సరిత ఇతర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించరాదు

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎల్.వి. గిరిరాజ్ గౌడ్




హసన్ పర్తి జూన్4 (వుదయం ప్రతినిధి): ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫీజుల పేరుతో విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ వేధించరాదని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ ప్రైవేటు పాఠశాలల యజమానులకు సూచించారు. మండల కేంద్రములోనిస్కిల్ స్టార్క్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎల్ వి.గిరిరాజు గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.., ప్రైవేటు పాఠశాలలు పాటించాల్సిన నిబంధనల పై విస్తృతంగా అవగాహన కల్పించారు. జీవో ఎంఎస్ నెం.1, విద్య, తేదీ 01-01-1994 ప్రకారం నిర్దేశించిన నిబంధనలను ప్రతి ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా అమలు చేయాలని, నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలకు చెందిన బస్సులు తప్పని సరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలల్లో తగిన భద్రతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ఫీజుల వసూళ్ల విషయంలో విద్యార్థులను వేధించడం బాలల హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో గవర్నింగ్ బాడీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, వాటి తీర్మానాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలని సూచించారు. గవర్నింగ్ బాడీ తీర్మానించిన విధంగానే ఫీజులను నిర్ధారించాలని ఫీజు వివరాలను నోటీసు బోర్డు పై ప్రదర్శించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. విద్యా నాణ్యత, పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాల పై తల్లిదండ్రులతో తరచుగా సమావేశాలు నిర్వహించి వివరించాలని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులతోనే బోధన నిర్వహించాలని, అర్హత లేని వ్యక్తులను ఉపాధ్యాయులుగా నియమించరాదని పేర్కొన్నారు. అలాగే బూట్లు, సాక్స్, బెల్టులు, టైలు, యూనిఫారాలు వంటి వస్తువులను పాఠశాలల ద్వారా విక్రయించరాదని, వాటి కొనుగోలుకు కనీసం మూడు దుకాణాలను సూచించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమకు నచ్చిన చోట నుంచి ఈ వస్తువులను కొనుగోలు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వేధించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఎంఓ సుమాదేవి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, హనుమకొండ మరియు కాజీపేట మండల విద్యాశాఖ అధికారులు నెహ్రూ, మనోజ్‌కుమార్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు మరియు ఇతర

# మహిళలకు ఉపాధి కల్పించే శిక్షణ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### దామెర మండలం ల్యాదెళ్లలోని మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, జూన్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి) : మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్లలోని మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ ద్వారా నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాలు, శిక్షణకు సంబంధించిన మెటీరియల్, సెంటర్ లోని వివిధ శిక్షణ విభాగాలను పరిశీలించారు. సౌకర్యాలను పరిశీలించి కేంద్రం గురించిన వివరాలను డిఆర్డిఓ మేన శ్రీను, అధికారులు కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే విధంగా వారం రోజుల్లో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల సమైక్య కార్యాలయం కోసం శంకుస్థాపన చేసిన భూమి వివరాలను తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రవి యాదవ్, అడిషనల్ డిఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో కల్పన, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రానున్న వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలి

### ఓటరు జాబితాల సవరణపై అవగాహన కలిగి ఉండాలి

### ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్





మహాదేవపూర్ జూన్ 04(వుదయం ప్రతినిధి)రానున్న వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలి అని ఓటరు జాబితాల సవరణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని మహాదేవపూర్ ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ అన్నారు ప్రజా ప్రణాళిక ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి, పెద్దంపేట, ఎనకపల్లి రాపల్లికోట, గ్రామాలలో గ్రామపంచాయతీల ఆవరణలో ప్రత్యేక గ్రామసభలు స్థానిక సర్పంచ్ ల అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభలలో పాల్గొన్న ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామపంచాయతీలలో ప్రతిరోజు పారిశుద్ధ్యం నిర్వహించాలని, అదేవిధంగా కాలువల పూడికతీత మరియు ముళ్ళ పొదల తొలగింపు వీధి దీపాలలో చెడిపోయిన బల్బులను తొలగించి నూతన బల్బులను ఏర్పాటు చేయాలని గ్రామంలో అందరికీ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని రానున్నన వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఎన్నికల సంఘం సూచించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అర్హులైన పౌరులు ఓటర్ల జాబితా నుండి తప్పిపోకుండా చూసుకుంటూ మరణించిన నకిలీ పౌరులు ఓటర్ల పేర్లను తొలగించడం వంటి ప్రక్రియ ఎస్ ఐ ఆర్ పై అవగాహన కలిగి ఉండాలంటూ అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఉపాధిహామీ ఏపీఓ శ్రీనివాస్, తోపాటు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అటకెక్కించారు.. మైనార్టీలను నిలువునా ముంచారు!

**లక్షలాది యువత ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క యువత కూడా దక్కని పథకం**
**రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డా మహమ్మద్ ఇమ్రాన్ బిసి మైనారిటీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**కోహీర్ జూన్ 4 (వుదయం ప్రతినిధి)**



రాజీవ్ యువ వికాసం అనేది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ప్రతిష్ఠాత్మక పథకం. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఈడబ్ల్యూఎస్ (EWS/EBC) వర్గాలకు చెందిన యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందుతుంది అని యువత చిన్న వ్యాపారస్తులు రెండు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు .ఈ పథకాని కి సంబంధించిన పూర్తి వివరాలు:ఆర్థిక సహాయం: అర్హులైన లబ్ధిదారులకు రూ. 3 లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందిస్తారు. ఇందులో రూ. 50 వేలలోపు యూనిట్లకు 100 శాతం సబ్సిడీ లభిస్తుంది.అర్హత వయస్సు: దరఖాస్తు చేసుకునే యువత వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి రెండు సంవత్సరాలు పూర్తయింది తెలంగాణ లో ఇంతవరకు ఈ పథకం ఏ ఒక్క యువత కూడా లబ్ధి చేకూర లేదు అలాగే మరొక పథకం దూదేకులకు లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు ఎలక్ట్రానిక్ స్కూటీలు అందజేస్తా అన్నారు ఈ పథకం కూడా తెలంగాణలో వెనుకబడ్డ మైనార్టీకి లబ్ధి చేరలేదు అన్నారు ఎందుకు ఈ ప్రభుత్వం మైనార్టీల పట్ల దొంగ ప్రేమ చూపెడుతుంది మైనార్టీల ఓట్లు వాడుకోవడం తప్ప మైనార్టీలకు సాయం చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది అని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మైనార్టీలకు తెలంగాణ యువతకు తక్షణమే నిధులు విడుదల చేసి తెలంగాణ ప్రజలకు అందించాలి అలాకాకుండా యువతతోటి పెట్టుకుంటే పుట్టగతులు ఉండవు విషయాన్ని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ప్రభుత్వంపై మండిపడ్డారు

## ప్రజా దర్బార్ పత్రికకు నూతన అక్రిడేషన్ అందజేత

**కోహీర్ జూన్ 4**
**(వుదయం ప్రతినిధి)**



ప్రజా దర్బార్ పత్రికకు నూతన అక్రిడిషన్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజా దర్బార్ చీఫ్ బ్యూరో నజీర్ అహ్మద్ చేతుల మీదుగా నూతన అక్రిడిషన్ ఆ పత్రిక విలేకరుల కు అక్రిడేషన్ అందజేశారు. నూతనంగా అక్రిడేషన్ తీసుకున్న రిపోర్టర్లు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విలేకరుల సమస్యలపై దృష్టి సారించి అక్రిడేషన్ కార్డు జారీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజా దర్బార్ పత్రికలో అక్రిడేషన్ పొందిన కోహీర్ మండల విలేకరి చెల్మెడ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విలేకరుల సమస్యలు పట్టించుకొని విలేకరుల కు గుర్తింపు కార్డులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంద్దన్నారు.ప్రభుత్వం విలేకరుల కు అన్ని విధాలుగా సమస్యలు తీర్చే విధంగా కృషి చేయాలి అన్నారు. గుర్తింపు కార్డు లేకపోవడం వల్లన చాలా ఇబ్బందులు ఎదుర్కొనం అన్నారు ప్రభుత్వ కార్యాలయంలో కి వెళితే అక్రిడేషన్ కార్డు లేనిదే ప్రభుత్వ కార్యాలయాల్లోనికి వెళ్ళడానికి అనుమతి ఇచ్చేవారు కద్దన్నారు. అక్రి డిషన్ మంజూరు చేసిన ప్రజాదర్బార్ ప్రతిక యాజమాన్యం కు వారు కృతజ్ఞతలు తెలియజేసారు ప్రజల కు ప్రభుత్వనికి వారధిగా నిజాయితీ పని చేస్తాం అని చెప్పారు.

# కారం వీరన్నకు ఘన నివాళులు

**అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు**

**సంగారెడ్డి వుదయం.**





సంగారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కారం పద్మ భర్త కారం వీరన్న అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు విషాద వాతావరణంలో నిర్వహించగా, మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్ రావు పాల్గొని బీజేపీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూర సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తూపాకి అనంత కిషన్, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, రాష్ట్ర నాయకులు సంగమేశ్వర్, చంద్రశేఖర్, రాములు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, మురళీధర్ రెడ్డి, రామకృష్ణ, వీరారెడ్డి, అంబరీష్, బీజేపీ జిల్లా నాయకులు రవిశంకర్, నాగరాజు, వాసు, విజయ్, ద్వారక రవి, శ్రీశైలం యాదవ్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కారం వీరన్నకు ఘన నివాళులర్పించారు.వీరన్న మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అదనపు కట్నం వేధింపుల కేసులో భర్తకు ఏడాది జైలు శిక్ష

**సిద్దిపేట కోర్టు సంచలన తీర్పు.. బాధితురాలికి దక్కిన న్యాయం**

**సిద్దిపేట, (వుదయం బ్యూరో):**

అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో నిందితుడికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సిద్దిపేట కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది.సిద్దిపేటకు చెందిన కొత్వాల్ ఉపాసి (23) అనే మహిళ, తనను అదనపు కట్నం ఇవ్వాలంటూ భర్త కొత్వాల్ సందీప్ (29) తీవ్రంగా వేధిస్తున్నాడంటూ గతంలో సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదుపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టారు.ఈ కేసుపై పూర్తి స్థాయి విచారణ జరిపిన సిద్దిపేట ఒకటవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కుమారి తరుణి గారు నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. ఈ మేరకు నిందితుడు కొత్వాల్ సందీప్‌కు *ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు **రూ. 10,000/ జరిమానా, మరియు వరకట్న నిషేధ చట్టం కింద **మరో రూ. 10,000/ జరిమానా* విధిస్తూ తీర్పు ప్రకటించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య గారు కోర్టులో బలమైన వాదనలు వినిపించి, కీలక సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. పోలీస్ శాఖ తరఫున మొదటి దర్యాప్తు అధికారిగా అప్పటి ఇన్స్పెక్టర్ వై. వెంకట్ రెడ్డి, రెండవ దర్యాప్తు అధికారిగా సబ్ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ గౌడ్ కేసును పకడ్బందీగా దర్యాప్తు చేశారు. ప్రస్తుత టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. మురళి పర్యవేక్షణలో... కోర్టు లైజనింగ్ ఆఫీసర్ (హెడ్ కానిస్టేబుల్) డి. శ్రీనివాస్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రూప్‌సాదిలు సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి కేసు విజయవంతం కావడానికి ఎంతో కృషి చేశారు. బాధితురాలికి న్యాయం జరిగేలా శ్రమించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక గ్రామ సభ



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నందిగామ గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్ 2026 పై ప్రత్యేక గ్రామ సభ సమావేశం నిర్వహించి నాలుగు రకాల చెత్త పై అనగా తడి చెత్త, పొడి చెత్త , హానికర చెత్త మరియు సానిటరీ చెత్త పై గ్రామస్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించడం జరిగింది అలాగే ఎస్ ఐ ఆర్, మాన్సూన్ ప్రిపేర్డ్నెస్, ఉపాధి హామీ, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేర స్వప్న, ఎంపీడీఓ రాజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమ్య శ్రీ, , పంచాయతీ రాజ్ ఏఈ శరత్, ఇరిగేషన్ ఏఈ స్వప్న, ఏఇఓ స్వప్న, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ఉప సర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ స్థాయి అధికారులు మరియు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణతో వెలవెలబోయిన గద్వాల కోర్టు



**గద్వాల, జూన్ 04 (వుదయం బ్యూరో)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణం గురువారం అసాధారణ నిశ్శబ్దానికి వేదికైంది. న్యాయవాదుల సంఘం ఇచ్చిన విధుల బహిష్కరణ పిలుపుతో న్యాయవాదులు కోర్టు కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో కోర్టు ఆవరణ వెలవెలబోయింది.సాధారణంగా కక్షిదారులు, న్యాయవాదులు, సిబ్బంది రాకపోకలతో సందడిగా కనిపించే ప్రాంగణం నిశ్శబ్దంగా మారి నిర్మానుష్య దృశ్యాన్ని తలపించింది. విధుల బహిష్కరణ ప్రభావంతో అనేక కేసుల విచారణలు వాయిదా పడగా, న్యాయ సేవల కోసం వచ్చిన కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. న్యాయవాదుల సంఘం చేపట్టిన ఆందోళనకు మద్దతుగా పలువురు సభ్యులు కోర్టు కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిరసన వ్యక్తం చేశారు. దీంతో కోర్టు ప్రాంగణంలో సాధారణ రద్దీ కనిపించకపోవడం విశేషం. న్యాయవాదుల డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించాలని సంఘం ప్రతినిధులు కోరారు. సమస్యల పరిష్కారమయ్యే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. దీంతో జిల్లా న్యాయ వ్యవస్థలో సాధారణ కార్యకలాపాలు కొంత మేర ప్రభావితమైనట్లు కనిపించింది.

## ఇటీక్యాల గ్రామసభలో రైతాంగానికి మేలుచేసే వ్యవసాయ సూత్రాలు

**సేంద్రియ ఎరువుల వాడకం, సన్న వరి సాగుతోనే అధిక లాభాలు: ఎంఏఓ వసంతరావు**

**సిద్దిపేట/జగదేవ్‌పూర్, జూన్ 04 (వుదయం ప్రతినిధి)**




వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ, శాస్త్రీయ పద్ధతులు అవలంబిస్తేనే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలరని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని ఇటీక్యాల గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సాగు విధానాలపై రైతులకు కీలక సూచనలు చేస్తూ విస్తృత అవగాహన కల్పించారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి.. పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, పచ్చిరొట్ట, జీవన ఎరువుల వంటి సేంద్రియ పద్ధతులను పెంచడం ద్వారా భూమి సారాన్ని, పంట నాణ్యతను కాపాడుకోవచ్చని సూచించారు. వచ్చే వానాకాలం సీజన్‌లో మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న RNR15048, RNR29325, HMT సన్న, MTU 1224, KNM1638 వంటి సన్న వరి రకాలను సాగు చేయాలని కోరారు. సన్న వరికి ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పాటు ప్రత్యేక బోనస్ కూడా అందిస్తోందని గుర్తుచేశారు. ఒకే రకమైన పంటలు వేయకుండా.. కంది, పెసర, మినుములు, జొన్నలు, రాగులు, వేరుశెనగ మరియు దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఆయిల్‌పామ్ తోటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. పంట కోతల అనంతరం వరి, మొక్కజొన్న అవశేషాలను తగులబెట్టడం వల్ల భూమిలోని మిత్రపురుగులు చనిపోయి నేల నిస్సారమవడంతో పాటు పర్యావరణం కలుషితమవుతుందని ఎంఏఓ హెచ్చరించారు. వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని (ఇన్‌కార్పొరేషన్) కోరారు. ఎల్‌నినో ప్రభావం వల్ల తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలన్నారు. భూసారాన్ని రక్షించేందుకు త్వరలోనే గ్రామాల్లో 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నాం. యూరియా, డీఏపీల వాడకం తగ్గించి, అధునాతన నానో యూరియాను రైతులు వినియోగించాలి అని కొనియాడారు. ఈ అవగాహన సదస్సులో ఇటీక్యాల సర్పంచ్ శ్రీమతి దీనా రాజలింగం, కొత్తపేట సర్పంచ్ శ్రీ జ్యోతిమహేష్, పంచాయతీ కార్యదర్శి రేఖ, ఆయుష్ వైద్యురాలు డాక్టర్ దీప, విలేజ్ పోలీస్ ఆఫీసర్ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు



**ఎస్పీ సునిత రెడ్డి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు**

**నాగర్‌కర్నూల్, జూన్ 04 (వుదయం బ్యూరో)**

ఈ నెల 05న బిజినపల్లి కుమ్మెర పంప్ హౌస్‌ను సందర్శించనున్న గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు కుమ్మెర పంప్ హౌస్ కార్యక్రమ ఇంచార్జ్, వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఆధ్వర్యంలో మూడు అంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖజీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బందోబస్తు విధులకు వచ్చిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం చేశారు. సీఎం పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, భద్రతలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం సహించబోమని ఆమె స్పష్టం చేశారు.బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించారు. ఎస్పీ - 01, అడిషనల్ ఎస్పీ - 01, డిఎస్పీలు - 03, సీఐలు - 07, ఎస్సైలు - 23, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ - 57, కానిస్టేబుల్స్, మహిళా హోంగార్డు - 253.వీరితో పాటు స్పెషల్ పార్టీలు, రోప్ పార్టీలు, బీడీ టీమ్స్, డాగ్ స్క్వాడ్, సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలను కూడా మొహరించారు.డ్యూటీ సమయంలో సెల్‌ఫోన్లు చూడటం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి వాటిపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రతి సిబ్బంది కేటాయించిన పాయింట్ వద్ద అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి డిఎస్పీ వెంకటరెడ్డి, నాగర్‌కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ రత్నం, నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండల కేంద్రంలో తెల్లారుజామునే బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఉదయం లేచి మద్యం ప్రియులు మద్యం తాగడానికి బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం బాబులను ప్రోత్సహించడం జరుగుతుంది. గ్రామంలో మద్యం మత్తులో తరచుగా గొడవలు దిగడం రోడ్లపై వాహనాలు వెళ్లే వారిపై ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మాత్రం అధికారులు పట్టించుకున్న పాపనా పోలేదని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపులను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేట జిల్లాలో జనసేన పార్టీలోకి బారులు తీరిన యువత



**నారాయణపేట టౌన్ జూన్04(వుదయం ప్రతినిధి)**

ప్రముఖ హీరో, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలోకి నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాల యువత బారులు తీరుతున్నారు. స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన జనసేన పార్టీ సమావేశంలో నారాయణపేట మండలం సింగారం, అప్పిరెడ్డి పల్లి, బోయింపల్లి తండా గ్రామాలకు చెందిన యువకులు గుడిసె నరసింహ ఆధ్వర్యం లో జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీ లో స్వచ్ఛందంగా చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేనపార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ హాజరు అయి యువకులకు జనసేనపార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ లో యువత మొత్తం జనసేనపార్టీ వైపు చూస్తోంది అని అన్నారు. హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ చూసాక తెలంగాణ లో పార్టీ పోటీ చేస్తుంది అని ఆయన ఆదేశాలు ఇచ్చాక ,తెలంగాణ యువత జనసేనపార్టీ కి ఆకర్షితులు అవుతున్నారన్నారు.ఒక నిజాయితీ గల నాయకుడి అడుగు జాడల్లో ఆయన అభిమానులు వివిధ పార్టీ లలో ఉన్న కూడా జనసేన పార్టీ వైపు చూస్తున్నారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ రోజు పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.మీకందరికీ మణికంఠ గౌడ్ యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నారాయణపేట జనసేన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బలరాం, డిజి అశోక్ కుమార్, వెంకటేష్, కృష్ణ, రాజేష్ ,మక్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్,సింగారం నుండి మారుతీ గౌడ్, మల్లేష్ గౌడ్ ,నవీన్ గౌడ్ ,మోనేష్, శీను, రమేష్,అప్పిరెడ్డి పల్లి నుండి రాఘవేంద్ర చారి, అశోక్, బోయిన్ పల్లి తాండ నుండి వెంకటేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆరే రాష్ట్రానికి శ్రీరామరక్ష: సబితా రెడ్డి

**వెల్దండ మే 4 (వు దయం)**



పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పై బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొంతు ఎత్తితే భయపడిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో పాలమూరు పర్యటిస్తున్నారే తప్ప మరొకటి కాదని ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల తర్వాత సీఎం రేవంతకు ప్రాజెక్టులు గుర్తుకొస్తున్నాయా అని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన బి ఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు సర్ పై అవగాహన సదస్సు కార్యక్రమానికి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి సభ్యత్వ నమోదు నాగర్ కర్నూల్ ఇంచార్జ్ మెట్టు శ్రీనివాసులు రజిని సాయి చందు పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని లేకుంటే ఓట్లు గల్లంతయ్య ప్రమాదం ఉందని పేర్కొన్నారు బి ఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అని కెసిఆర్ దురదృష్టితో విద్యుత్ సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టి ఎక్కించారు తాగునీరు సాగునీరు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సబండవర్గాల సంక్షేమం కోసం అన్ని విధాల కృషి చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత ప్రజలను విస్మరించిన పార్టీ కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై రేట్లపై సీఎం రేవంత్ నోరు మెదపలేదని దుయ్యబట్టారు

కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మిషన్ భగీర తమాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ హెడ్మసత్యం పార్టీ .

## గుడ్డెం దొడ్డి పంపుహౌస్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి



**జిల్లా ప్రాజెక్టులపై ఫోటో ఎగ్జిబిషన్, పీపిటి ప్రజెంటేషన్**
**సీఎం పర్యటనకు భారీ బందోబస్తు**

**గద్వాల జూన్ 04 (వుదయం బ్యూరో)**

జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా 15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థ్యం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తదితరులు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్ 1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం తిరిగి వెళ్లే సమయంలో సీఎం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు, మీడియా ప్రతినిధులకు అభివాదం చేస్తూ కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు సీఎంకు పుష్పగుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలతో పాటు, పకడ్బందీ ఏర్పాట్లు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సహకారం, సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినట్లు గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కర్నాటక మంత్రి బోసురాజు, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాస రావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సీఈ రహీముద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 6న ఎస్టీ యువతకు ప్రేరణ శిబిరం!

**జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి బి. వెంకటేష్**

**సంగారెడ్డి, జూన్ 4:-వుదయం.**

జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఒకరోజు నైపుణ్యాభివృద్ధి అవగాహన మరియు ప్రేరణ శిబిరాన్ని ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి బి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 114 మంది ఎస్టీ నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వివిధ నైపుణ్యాలను పరిచయం చేయడం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ నైపుణ్య శిక్షణ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బ్యూటీ అండ్ వెల్నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్, ఎన్ఐఎంఎస్ఎంఈ శిక్షణ సంస్థలు పాల్గొని తమ శిక్షణ కార్యక్రమాలను యువతకు వివరించనున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలోని అర్హత కలిగిన ఎస్టీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిబిరంలో పాల్గొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆయన కోరారు.

# గ్రామ సభ ముఖ్య ఉద్దేశం

**గ్రామ అభివృద్ధి.. సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక..**
**ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన**
**గ్రామ సర్పంచ్ పరుశురాం**

**తాండూర్ వుదయము ప్రతినిధి మే 4**



ప్రజా ప్రభుత్వ పాలన చేపట్టిన గ్రామస్తులకు విపత్తు నిర్వహణపై గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని ఉద్దేశంతో ప్రభుత్వ అధికారుల ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా తాండూరు మండల పరిధిలోని సిరిగిరి పెట్, బెల్కా టూర్, చిట్టి ఘనపూర్ చంద్రవంచ కరణ్ కోట్, వీరారెడ్డిపల్లి ఓ చింతామణి పట్నం గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్ల అధ్యక్షతనలో గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమించారు వారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా సిరిగిరి పెట్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సభ అనేది గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్లందరూ ఒక వేదికపైకి వచ్చి, తమ గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల ఎంపిక, మరియు నిధుల ఖర్చుపై చర్చించి నిర్ణయాలు తీసుకునే ప్రజా నేజీలు, త్రాగునీరు) గుర్తించి తీర్మానిస్తారు అన్నారు నిధుల ఖర్చు పారదర్శకత: గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయం, ప్రభుత్వం కేటాయించే నిధులు ఎలా ఖర్చు అవుతున్నాయో ప్రజలకు వివరిస్తారు.నిర్వహణ మార్గదర్శకాలుఅధ్యక్షత: ఈ సభలకు గ్రామ సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. సమాచారం: గ్రామ సభ జరిగే తేదీ, సమయం, మరియు అజెండాను కనీసం 23 రోజుల ముందే దండోరా, చాటింపు లేదా ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు తెలియజేయాలి.సభ్యుల భాగస్వామ్యం: వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు (ఎంపీడీవో, తహసీల్దార్), మరియు గ్రామస్తులు తప్పనిసరిగా హాజరుకావాలి. కోరం (Quorum): సభ సజావుగా జరగడానికి మరియు నిర్ణయాలు ఆమోదించడానికి నిర్దిష్ట సంఖ్యలో ఓటర్లు (సాధారణంగా 1/10వ వంతు) హాజరుకావడం తప్పనిసరి.రికార్డులు: సభలో చర్చించిన అంశాలు మరియు చేసిన తీర్మానాలను మినిట్స్ బుక్కులు పంచాయతీ రికార్డులలో నమోదు చేసి, ప్రభుత్వ పోర్టల్స్ లో అప్‌లోడ్ జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కొమరయ్య ఉప సర్పంచ్ చంద్రవంచ గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి వాడు సభ్యులు సంబంధిత శాఖ అధికారులు అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## మునిపల్లి, కంకోల్ ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ

**సంగారెడ్డి, జూన్ 4:వు దయం.**


జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు.

గురువారం నాడు మునిపల్లి మరియు కంకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ఆరోగ్య కేంద్రాలను అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు. మధ్యాహ్నం డి ఎమ్ ఎచ్ ఒ కార్యాలయంలో వైద్య అధికారుల మీటింగ్ లో ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి రివ్యూ చేశారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని కోరారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు...

## రోడ్డు భద్రత సైబర్ నేరాలు గంజాయి నిర్మూలనపై ప్రజలకు సూచనలు...









జగిత్యాల జూన్ 04 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన గ్రామ. సభల్లో పోలీసు అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ గ్రామ సభల్లో పోలీస్ అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై ప్రజల భద్రత యువత భవిష్యత్తు సంబంధించిన పలు అంశాలను వివరించారు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న.అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా ప్రచారం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు అతివేగం నిర్లక్ష్యపు డ్రైవింగ్ వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు కారణ మవుతాయని హెచ్చరించారు అదేవిధంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొంటూ గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వి వరించారు గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు బ్యాంకు ఖాతా వివరాలు ఓటీపీలు ఏటీఎం పిన్ నంబర్లు వ్యక్తి గత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హె చ్చరించారు ఫేక్ కాల్స్ సందేశాలు సోషల్ మీడియా లింకులు ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు మహిళలు చిన్నారుల భద్రత బాల్య వివాహాల నిర్మూలన మహి ళలపై వేధింపుల నివారణ ప్రజా ఆస్తుల పరిరక్షణ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు